TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 67 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.30.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## గత ప్రభుత్వ తప్పులన్నీ సరిచేస్తున్నాం



బోనకల్ అమృత్ తెలంగాణ: గత ప్రభుత్వం చేసిన తప్పులన్నీ సరి చేస్తున్నామని, తక్కువ కాలంలో వందల మందికి గ్రూప్ -1 ఉద్యోగాలు ఇచ్చి ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నారాయణపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం రాత్రి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. పదేండ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి కూడా గ్రూప్-1 ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. పారిశుధ్య కార్మికులు, పంచర్లు వేసుకునే వారి బిడ్డలు, పేద రైతులు, రోజువారి కూలీల బిడ్డలు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారి కష్టాన్ని అవహేళన చేసే విధంగా కొద్దిమంది మాట్లాడటం బాధాకరంగా ఉందని తెలిపారు. చేసిన పనులు చెప్పుకునే సంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదన్నారు. కానీ కొన్ని ప్రభుత్వాలు ఏమి చేయకుండానే అన్నీ చేసినట్టు భ్రమలు కల్పించి ప్రజలను ఆ భ్రమల్లో ఉంచి అన్నీ పూర్తి చేశామని ప్రచారం చేసుకుంటారని విమర్శించారు.

రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండరాదనేది తమ ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. 100 పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని, లేదంటే పాదయాత్ర చేస్తామని మధిర పట్టణంలో ఓ పెద్దాయన ప్రకటించారని, పనులు పూర్తి చేయకుండా ఆస్పత్రిని ఎలా ప్రారంభిస్తామని ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో తాను మధిరలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. ఈ సభలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బండారు నరసింహారావు, డీసీసీబీ చైర్మెన్ దొండపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అంబటి వెంకటేశ్వర్లు, మధిర ఆత్మ కమిటీ చైర్మెన్ కర్నాటి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల.




అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ. అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్. రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు. 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు. అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు. అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు. పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు. నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



అలంపూర్ : అమృత్ తెలంగాణ: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అయిదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో సోమ వారం ఘనంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వరుల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ఎమ్మెల్యే విజరుతో కలిసి మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు, ఆలయ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి దీప్తి సాదర స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రముఖ ఆలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. కాగా, దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జోగులాంబ దేవి మహాగౌరీ దేవి అలంకారంలో యాత్రికులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, గద్వాల సంస్థాన వారసులు కృష్ణా రాంభూపాల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రజాప్రభుత్వం అండ



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారంనాడు హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీడియా రంగంలో వృత్తిని కొనసాగిస్తూ అమరులైన జర్నలిస్టులకు జోహార్లు అర్పించారు. సమాజంలోని జర్నలిస్టులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారన్నారు. అలాగే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులంతా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మిగతా సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ మీడియా అకాడమీ చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించడం వలన ఆయా కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని గుర్తుచేశారు. ఇదిలావుండగా జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలు సైతం మీడియా అకాడమీ చేపడుతున్నదన్నారు. దీంతో విలేకరులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో ఇండ్లు లేని జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలనీ, మరణించిన కుటుంబాలకు హెల్త్ కార్డులు అందజేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయనున్నట్టు చెప్పారు. మీడియా అకాడమీ చైర్మెన్ కె. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మరణించిన 18 మంది వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసినట్టు చెప్పారు. ఐదేండ్ల పాటు పెన్షన్ సైతం ఇచ్చినట్టు తెలిపారు. ప్రమాదాలతో దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన ఆరుగురు వర్కింగ్ జర్నలిస్టులకు రూ. లక్ష, తీవ్ర గాయాలైన ఒక్కో జర్నలిస్టుకు రూ. 50 వేలు మొత్తం రూ.24.50 లక్షల మేర ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాలలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ మీడియా అకాడమీ భవనం బహుళ అంతస్తులలో కొనసాగుతున్నందున అందులో శిక్షణ కొరకు ఆడిటోరియం ఉండడంతో జర్నలిస్టులకు ఏ.ఐ., సోషల్ మీడియా, భాషపై పట్టు కోసం నిరంతరం జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆమె వివరించారు. అలాగే జర్నలిస్టుల సౌకర్యార్థం కంప్యూటర్ ల్యాబ్, లైబ్రేరి ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి సూచన మేరకు క్షేత్రస్థాయిలో పని చేస్తున్న పౌర సంబంధాల అధికారులకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఎక్కడున్నా ప్రజారవాణా వ్యవస్థకు మద్దతు




హైదరాబాద్ అమృత్ తెలంగాణ: 'ఆర్టీసీకి పరిమిత కాలంలో అపరిమిత పేరు ప్రతిష్ఠలు దక్కడంలో మనమంతా చేయి చేయి కలిపి పనిచేశాం. భవిష్యత్‌లోనూ మీరంతా ఇలానే పనిచేస్తూ దేశంలోనే అత్యున్నత రవాణా సంస్థగా.. మన టీజీఎస్‌ఆర్టీసీని నిలబెడతారని ఆశిస్తున్నాను. ఆర్టీసీతో నాలుగేండ్ల ఈ పయనం నాకెంతో సంతృప్తినిచ్చింది. భవిష్యత్‌లో నేను ఎక్కడ ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థకు, ఈ గొప్ప సంస్థకు నా మద్దతు కొనసాగుతుంది. ప్రజలకు రవాణా సేవలందించే ఈ గొప్ప సంస్థలో వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా నాకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు'అని అదనపు డీజీపీ, టీజీఎస్‌ఆర్టీసీ మాజీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులందరికీ ధన్యవాదాలు ప్రకటించారు. తాను 2021, సెప్టెంబర్ మూడో తేదీన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టీసీకి వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించానని గుర్తు చేశారు. అందరి సహాయ సహకారాల వల్ల నాలుగేండ్లకు పైగా ఈ బాధ్యతల్లో కొనసాగానని తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించే నాటికి సంస్థ చాలా కష్టకాలంలో ఉందని పేర్కొన్నారు.

ఆ సమయంలో ఆర్థిక లోటుతో సంస్థ మనుగడ ఉంటుందా? లేదా? అనే భయం అందరిలోనూ గూడుకట్టుకుని ఉందని తెలిపారు. అందరి అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని మేథోమథన సదస్సులను జరిపి ప్రతి ఉద్యోగినీ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములను చేశామని పేర్కొన్నారు. అందరి మద్దతుతో సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చామని వివరించారు. పాత వస్సుల స్థానంలో కొత్త బస్సులను తెచ్చి ఏడాదికి రూ.తొమ్మిది వేల కోట్లకుపైగా రాబడి సాధించామని తెలిపారు. ప్రతినెల ఒకటో తేదీన జీతాలిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులునాన 2017కు సంబంధించిన 21 శాం ఫిట్‌మెంట్‌ను ఉద్యోగులకు ఇచ్చామని వివరించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను దశల వారీగా చెల్లించామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా రోజుకు సగటున 35 మంది మహిళలు ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థల సహకారంతో ఆర్టీసీని తిరిగి తన కాళ్లపై తాను నిలబడేలా కృషి చేశామని తెలిపారు.

ఆర్టీసీ బస్సులో సజ్జనార్ ప్రయాణం

టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా తన చివరిరోజున వీసీ సజ్జనార్ ప్రజారవాణాపై అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయా ణికుడిలా లక్డికాపూల్–టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్‌భవన్ వరకు 113ఐ/ఎం రూట్ బస్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ ద్వారా కండక్టర్ వద్ద టికెట్‌ను తీసుకున్నారు. అనంతరం ప్రయాణికులతో ఆయన ముచ్చటించారు.

ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి బాధ్యతల స్వీకరణ

టీజీఎస్‌ఆర్టీసీ నూతన వైస్ చైర్మెన్, ఎండీగా వై నాగిరెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. బస్ భవన్‌లోని ఎండీ ఛాంబర్‌లో మాజీ ఎండీ వీసీ సజ్జనార్ నుంచి ఆయన బాధ్యతలను తీసుకున్నారు.

## సాగర్ 26 క్రస్ట్‌గేట్లు ఎత్తి నీటి విడుదల



నాగార్జునసాగర్ :అమృత్ తెలంగాణ: ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద నీటితో నాగార్జున సాగర్ జలాశయం నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు సోమవారం రాత్రి 6,25,810 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దాంతో సాగర్ డ్యామ్ 26 క్రస్ట్ గేట్లలో 18 గేట్లను 15 అడుగుల మేరకు, 8 గేట్లు 20 అడుగుల మేరకు ఎత్తి 5,76,284 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నుంచి కుడికాలువ ద్వారా 9533 క్యూసె క్కులు, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 33,211 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వస్తున్న వరద ఉధృతంగా రావడంతో నీటి విడుదలతో డ్యామ్ దిగువ భాగాన ఆంధ్రా ప్రాంతంలో పలు గ్రామాలు జలమయమయ్యాయి.

సింగూర్‌కు వరద 11 గేట్ల ఎత్తి దిగువకు నీటి విడుదల

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూర్ ప్రాజెక్టుకు రోజురోజుకు వరద ఉధృతి పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి సోమవారం 1,10,000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండటంతో 11 గేట్లు ఎత్తి 1,06,137 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్టు ప్రాజెక్టు డీఈ బీమ్ తెలిపారు. కాగా ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం ప్రాజెక్టులో 18.324 టీఎంసీల నీరు నిలువ ఉన్నది. అందులో జెన్కోకు 1376 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, తొమ్మిదేండ్ల తర్వాత 11 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు



కూసుమంచి :అమృత్ తెలంగాణ: మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వమూ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారని, అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనున్నదని తెలిపారు. ఆ తీర్పును స్వాగతిస్తూ కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుంచి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని అన్నారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్నికల నిర్వహణపై జిల్లా స్థాయి సమావేశం రాష్ట్ర ఎన్నికల కమిషన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ , ప్రిన్సిపల్ సెక్రటరీ, PRRD లతో కలిసి గూగుల్ మీట్






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఎన్నికల నిర్వహణపై జిల్లా స్థాయి సమావేశం రాష్ట్ర ఎన్నికల కమిషన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ , ప్రిన్సిపల్ సెక్రటరీ, PRRD లతో కలిసి గూగుల్ మీట్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు తో కలసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు, జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు, జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి, స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఆర్వోలు ,అసిస్టెంట్ ఆర్వోలు లను నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేయడం జరిగిందనీ అన్నారు. గ్రామపంచాయతీ లకు సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు నియమించి, పోలింగ్ కేంద్రాలు ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు, అంతకుముందు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సోమవారం హైదరాబాద్ నుండి సంబంధిత ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలింగ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో zp CEO రవీందర్, dpo రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు ఆమె తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యుల సర్పంచి ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. సరిపడినన్ని బ్యాలెట్ బాక్స్ లను, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యూ, తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలోని మద్యం దుకాణాలకు సంబంధించి ఈరోజు ఏడు దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్ తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 18 వ తేదీతో ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్క దరఖాస్తులు మూడు లక్షల రూపాయల రుసుము ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు అక్టోబరు 23 న లక్కీ డ్రా నిర్వహించబోతున్నట్లు చెప్పారు. 47 మద్యం దుకాణాలకు సంబంధించి గౌడ కులస్థులకు మూడు, దుకాణాలు, ఎస్సీలకు ఐదు దుకాణాలు, ఎస్టీలకు ఒకటిగా రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రిజర్వేషన్ కల్పించిన దుకాణాలకు దరఖాస్తు చేసుకునేవారు కుల ధృవీకరణ పత్రంతో పాటు, మూడు లక్షల రూపాయల డిడి లేదా చలాన్ జతపరుచాల్సి ఉంటుందన్నారు. కుల ధృవీకరణ పత్రం సమయానికి అందని పక్షంలో వారు నవంబరు 15 తేదీ వరకు అందజేయాల్సి ఉంటుందన్నారు. అండర్ టేకింగ్ పత్రం జతపరచాల్సి ఉంటుంది. డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, నిర్మల్" పేరున తీయాల్సి ఉంటుందని తెలిపారు.

# ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం తప్పనిసరిగా ఉండాలి

**ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు, పోలీసుల పట్ల విశ్వాసం, నమ్మకం అభివృద్ధి చెందుతుంది.**

**56 ఫిర్యాదుల స్వీకరణ, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు.**

**ఫిర్యాదుల విభాగానికి భారీ స్పందన. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : ప్రజల ఫిర్యాదుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా దర్యాప్తును చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ ప్రజా ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ సుదూర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి నేరుగా విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసుల పట్ల విశ్వాసం గౌరవం మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో 56 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ గారు నేరుగా స్వీకరించడం జరిగింది. భూ సమస్యలలో చట్టానికి లోబడి వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలను మోసగించే వారి పట్ల ఉపేక్షించేది లేదని ఎంతటి వారినైనా చట్టం దృష్టిలో సమానమైన అని ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల విభాగంలో ఈరోజు పలు భూ సమస్యలతో కూడిన ఫిర్యాదులు, కుటుంబ సమస్యలతో కూడిన ఫిర్యాదులు, భార్యాభర్తల సమస్యలతో ఫిర్యాదులు, వివిధ పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు స్థితిగతులపై నేరస్తులను పట్టుకోవడంలో చేయవలసిన విధులపై గల ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా ఎస్పీ గారికి నేరుగా సమాచారం అందించాలన్న ఫిర్యాదులు చేయాలన్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాల వారు మరియు ఆసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలియజేయాలనే వారు ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇటీవలి నిర్మల్ జిల్లాకు జల్ సంచాయ్ – జన భాగిధారి కార్యక్రమంలో అవార్డు లభించినందున, అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, మరిన్ని అవార్డులు సాధించి, జిల్లా పేరును దేశవ్యాప్తంగా నిలపాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి, ఎన్నికల నియమామిడి ముగిసి వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కోడ్ ముగియగానే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తామని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. అధికారులంతా ఎన్నికల కోడ్ ను తప్పనిసరి పాటించాలి ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ జిల్లాలో పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలన్నీ మనవైపు చేస్తున్నాయి

**మహాకాళి ఆలయంలో హారతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వేల సంవత్సరాల పురాతనమైన సనాతన హైందవ ధర్మం గొప్పదనాన్ని తెలుసుకునేలా ప్రపంచ దేశాలన్నీ మన వైపే చూస్తున్నాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శరన్నవరాత్రి సందర్భంగా తొమ్మిది రోజులపాటు అమ్మవారికి చేసే ప్రత్యేక పూజలల్లో మనతోపాటు అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బేల మండల కేంద్రం లోని మహాకాళి ఆలయంలో సోమవారం నిర్వహించిన మహా హారతి పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిసి అమ్మవారికి ఎమ్మెల్యే మహా హారతిని ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ మహాకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం ఇటీవలే రూపాయలు 20 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. హిందువులకు రోజు పండగనేనని, ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో మనతో పాటు అందరూ బాగుండాలని కోరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు ఇంద్రజిత్. కృష్ణ .రాము. పోతరాజు.నవీన్ మురళీధర్. టక్రే. గణేష్ .నవీన్. సందీప్ హరీష్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో సింగిరి అశోక్ ని సన్మానిస్తున్న జిల్లా మాల సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాల సంక్షేమ సంఘం భవనంలో అదిలాబాదు జిల్లా యూనిట్ అన్ని యాజమాన్యాల ఉద్యోగుల పెన్షనర్ అధ్యక్షులుగా యెకగ్రీవంగా యెన్నిక అయిన సందర్భంగా, సింగరి అశోక్ మాల సంక్షేమ సంఘ భవనంలోనీ అదిలాబాదు నందు MSS కమిటీ సభ్యులగు అధ్యక్షులు–కొప్పుల రమేశ్ ,ప్రధాన కార్యదర్శి– బొబ్బిలి సుధాకర్ ,సీనియర్ నాయకులు–బేర దేవన్న ,శూరం భగవాన్లు ,మేదరి స్వామి,దాసరి బాబన్న ,సంటి రవి యువ నాయకులు– ముఛ రఘు,అశోక్,అర్జున్ సుదర్శన్,ప్రకాశ్ పాల్గొనిఘనంగా సన్మాన నిర్వహించటం జరిగింది.

## జర్నలిస్టు నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం..

డిచ్ పల్లి : అమృత్ తెలంగాణ: డిచ్ పల్లి మండలంలోని ఘన్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు లక్కవత్రి నారాయణ 55 ఈనెల 11న గుండెపోటుతో మృతి చెందారు. నారాయణ భార్య లక్కవత్రి లక్ష్మికి డిచ్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా తరపున 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అంద చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు లోకని గంగారం మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా డిచ్ పల్లి లో వివిధ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నాడని ఆయన మృతి పోటీ జర్నలిస్టులకు తమకెంత గానో లోటన్నారు. నారాయణ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సామల మురళి, ఉపాధ్యక్షులు జలగడుగుల సాయిలు, కోశాధికారి సయ్యద్ నయీమ్, సభ్యులు గోపాల్, కట్ట శోభన్ బాబు, వసంతరావు తదితరులున్నారు.

## ఎన్నిక సమయంలో రేషన్ డీలర్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. డీలర్ల నిరసన శిబిరానికి హాజరైన ఎమ్మెల్యే వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రేషన్ డీలర్లు ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏప్రిల్ నెల నుంచి ఆగస్టు వరకు పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అనుకున్న డీలర్ల సమస్య గత 10 ఏళ్ళు బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మోసగిస్తూనే ఉందని అన్నారు. గత బి బీఆర్ఎస్ ప్రభుత్వాని కంటే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూస్తే, ప్రస్తుతం తెలంగాణ ప్రజల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు అయినదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ తో పాటు పలువురు రేషన్ డీలర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్లపైకి వస్తున్న గోదావరి వరద ఉధృతి.

అమృత్ తెలంగాణ: : మండలంలోని కందకుర్తి గోదావరి ఉగ్రరూపం దాలుస్తూ గంటకు ప్రధాన రోడ్లపైకి వరద ఉధృతి పెరుగుతూనే ఉంది. కందకుర్తి చెక్ పోస్ట్ దాటి పైకి వరద ఉధృతి పెరుగుతూ ఉండడంతో ప్రజల వైపు వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు ప్రకటించారు. కందకుర్తి ఘాట్కు వెళ్లే రోడ్లపై నీటి వరద ఉధృతి పెరగడంతో పుణ్య స్థానాల కోసం వచ్చే భక్తులు అటువైపు వెళ్ళకుండా ఉండేందుకు పోలీస్ యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంటుంది. ఎగువ భాగం నుంచి సుమారు మూడు లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం పెరుగుతూ వస్తూ ఉండడంతో ప్రధాన రోడ్లపైకి మీరు వస్తోంది.

# స్వచ్ఛోత్సవ్ అవగాహన పై ప్రతిజ్ఞ చేయించిన మున్సిపల్ కమిషనర్ .






అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 29: మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ గ ఆధ్వర్యంలో స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కార్మికులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించినారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంవత్సరంలో 100 గంటలు లేదా వారంలో రెండు గంటలు పని చేస్తానని మా వీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని పక్క వారికి కూడా తెలియజేస్తానని నా దేశ పరిశుభ్రత మా వంతు సహాయంగా దేశంలో ముందుకు తీసుకెళ్తూ సహాయపడతారని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని చెత్తను మురికి కాలువల్లో రోడ్లపై గాని వెయ్యమని చుట్టుపక్కల వారికి కూడా తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని. పారిశుద్ధ్య సిబ్బంది వార్డులలో పనిచేసేటప్పుడు ప్రజలు చెత్త రోడ్లపై వేయకుండా స్వచ్ఛత పై అవగాహన కల్పించాలని ప్రజలలో మార్పు వస్తేనే స్వచ్ఛతపై మెట్పల్లి మున్సిపాలిటీ అడుగు ముందుకు వేయబడుతుందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిట్స్ వచ్చిన వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ ఎస్ఐ



జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 29 జిల్లా కేంద్రంలో ఆదివారం పాత బస్టాండ్ సమీపంలో పూలు అమ్ముకునే సలీం అనే వ్యక్తి ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దసరా, బతుకమ్మ పండగల రద్దీలో ఎవరూ పట్టించుకోకపోయినా, అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ సలీంను తన వాహనంలో వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

ఈ ఘటనతో సలీం కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు ఎస్సై మల్లేష్ ను రియల్ హీరోగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్యేక పూజలో భాగంగా కుంకుమార్చన, అక్షరాభ్యాసం, కళ్యాణం వేడుకలు.

## గోధూర్ లో దుర్గాదేవి సరస్వతీ దేవిగా దర్శనం





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 29 మండలంలోని గోదురు గ్రామంలో దుర్గా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు కుంకుమార్చన అక్షరాభ్యాసం అన్నదాన కార్యక్రమం స్వామివారి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి, ఉదయం సరస్వతి పూజ నిర్వహించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పలక బలపం ఇచ్చి అక్షరాభ్యాసం చేయించారు, అనంతరం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు, దాదాపు 100 మంది మహిళామతల్లులతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం పూజలో పాల్గొన్న మహిళామా తలకు మరియు గ్రామ ప్రజలందరికీ అన్న ప్రసాద స్వీకరణ చేయించడం జరిగింది, గత 20 సంవత్సరాల క్రితం ఐదుగురు సభ్యులతో ప్రారంభమై, సుమారు 50 నుండి 60 మంది మాలలు వేసుకొని, గ్రామ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఏదో విధంగా పాల్గొని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు, రోజుకు ఒక అవతారంలో కొలుస్తూ ఉదయం సాయంకాలం అష్టోత్తర శతనామావళితో పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతిరోజు అభిషేకం చేస్తూ అమ్మవారికి చీరలు కట్టిస్తూ పూలమాలలతో అలంకరిస్తూ దీప దూప నైవేద్యాలతో అమ్మవారిని కొలుస్తూ ఉంటారు, గ్రామ ప్రజలు ప్రతిరోజు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పిస్తారు, సాయంకాలం భజన కార్యక్రమం నిర్వహిస్తారు మంగళ హారతుల పాటలతో అలరిస్తారు, రోజువారి కార్యక్రమాలలో భాగంగా హోమం, బోనాల పండుగ కూడా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు, అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొంటారని, సేవ చేసుకుంటూ ఇక్కడ కార్యక్రమాల్ని నిర్వహిస్తారని అన్నారు, దసరా రోజు మధ్యాహ్నం 12 గంటల లోపు మహిషాసురుని మర్దనం చేసిన తర్వాత అమ్మవారిని నిమజ్జనం చేస్తామని అంతటితో నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు, కార్యక్రమాలలో గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు మహిళామాతలు యూత్ సభ్యులు అన్ని కుల సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెరువులను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి





పరిశీలిస్తున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 29 పట్టణంలోని ఉప్పరిపేట్ కండ్లపల్లి చెరువు కట్ట కుంగడంతో చెరువు కట్టను చెరువు మత్తడిని పరిశీలించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి చెరువు పరిశీలించిన జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడి చెరువు కట్ట కింద బుంగ పడినట్టు అనుమానంగా ఉంది అని కట్ట తెగుతే కింది గ్రామాలు వరద తీవ్రతకు నీట మునుగుతాయి అని అన్నారు అధికారులు వెంటనే చెరువు కట్ట ప్రాంగణానికి చేరుకొని కుంగిన కట్టను మత్తడిని పరిశీలించారు జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ వెంటనే చెరువు 4 తూములు తెరవాలని సూచించారు తూములు తెరవకపోతే నీటి ప్రవాహాన్ని ఆపడం సాధ్యం కాదు అన్నారు ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు వారి వెంట. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రాంత ప్రజలు ఉన్నారు

# పేద ప్రజలను పీడిస్తున్న ఆసుపత్రులను సీజ్ చేయాలి

## అధిక బిల్లులు వసూలు చేస్తున్న హాస్పత్రి.






మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 29 జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని సాయి సంజీవని హాస్పిటల్ వైద్యులు అధిక బిల్లులు వసూలు చేస్తున్నారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణానికి చెందిన ఆకుల హనుమాండ్లు అనే వ్యక్తి తన తల్లి ఇంట్లో కాలుజారి పడటంతో కాలుకు బలమైన గాయం కాగా పట్టణంలోని సాయి సంజీవని హాస్పిటల్ కు తీసుకువెళ్లానని హాస్పిటల్కు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డుపై తన వాహనాన్ని నిలిపి ఆసుపత్రిలోకి తన తల్లిని తీసుకు వెళుతుండగా మరో వాహనం యాక్సిడెంట్ చేసేదని బాధ వ్యక్త పరిచారు. అనంతరం హాస్పిటల్ లోకి తన తల్లిని తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయాలని సూచించగా 700 రూపాయలు ఖర్చు అవ్వాల్సిన పరీక్షలు 4800 వసూలు చేశారని, ఎందుకు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని డాక్టర్ను అడగగా ఆరోగ్యశ్రీ ఉందని అది తమ హాస్పిటల్కు ఊరికే రాలేదని అందుకోసమే డబ్బులు ఎక్కువ వసూలు చేస్తున్నామని డాక్టర్ త్రిలోక్ తెలిపారని అన్నారు. దీంతో తాను కంగుతిన్నానని అయినప్పటికీ వైద్యం చేయాలని డబ్బులు చెల్లించగా మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వైద్యం చేసినట్లుగా నానా హంగామా సృష్టించి సాయంత్రం తమతో కాదని చేతులెత్తేసి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ కానీ,హైదరాబాద్ కానీ తీసుకువెళ్లాలని డాక్టర్లు సూచించగా తన తల్లి అవస్థ భరించలేక బాధతో నిజామాబాద్ హాస్పిటల్కు తరలించామని ఆకుల హనుమాన్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఎలాంటి వసతులు లేవని అయినప్పటికీ అధికారులు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆకుల హన్మాండ్లు ఆగ్రహించారు. మెట్ పల్లి లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలను పీడిస్తున్న ఆసుపత్రులను గుర్తించి వాటిని సీజ్ చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అధికారులను ఆదేశించి చర్యలు తీసుకోవాలని ప్రజాసేన పార్టీ తరఫున కోరుతున్నానని ఆకుల హనుమండ్లు తెలిపారు.

## దుర్గమాత ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పిట్టల వాడ లోని హనుమాన్ మందిర సమీపంలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమాత మండపం లో దుర్గమాత ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణకిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం పలు దుర్గా, శారదా దేవి మండపాలను సందర్శించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆ అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవి నవరాత్రి, సద్దుల బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా గ్రీవెన్స్ డే

## ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం
## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

# డబుల్ బెడ్ రూంల ఏకపక్ష ఎంపిక

అశ్వారావుపేట : గ్రామ సభ పెట్టకుండానే లాటరీ నిర్వహించి గతంలో లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ కొత్తగా డబుల్ బెడ్ రూం లబ్ధిదారులను ఎంపిక చేయడం అన్యాయం అని సీపీఐ (ఎం) మండల కమిటీ తరపున జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి, మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ లు తీవ్రంగా ఖండించారు. సోమవారం 11 గంటలకు స్థానిక ఎన్నిక నోటిఫికేషన్ వస్తుందని తెలిసి ఉదయాన్నే ఆగ మేఘాలు మీద కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేయడం ఓట్లు కోసమే నా అంటూ ధ్వజం ఎత్తారు. 2015- 2016 ఆర్ధిక సంవత్సరం లో మంజూరు అయిన గృహాలను ఐటీడీఏ ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షణలో నిర్మించి 2019-2020 ఆర్ధిక సంవత్సరం రెవిన్యూ శాఖ కు అప్పగించారని,

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు.!



మల్హార్ రావు: : అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం అంబరాన్నంటాయి. ఈ సంబరాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు,గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో బతుకమ్మలు అందంగా పేర్చి మహిళలందరు ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి చేస్తూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగని తెలిపారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని%-%ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ, భూదేవికి సమర్పించే నైవేద్యమని,ఇది తల్లి, చెల్లి, అమ్మాయిల ప్రతి మదిలో మెదలే గౌరవానికి నిలువెత్తు గుర్తన్నారు. సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. 9 రోజులు అమ్మవారిని కొలుసుకుంటామన్నారు."బతుకు చైతన్యం%-%బతుకమ్మ ఆరాధనం"అన్నట్లుగా, ఇది తెలంగాణ ఆడబిడ్డల గొంతులో ఊసెత్తే ఉయ్యాల పాట అన్నారు. బతుకమ్మ వెనక సైంటిఫిక్ రీసన్ ఉంది. ఎన్నో ఔషధ గుణాలున్న బతుకమ్మ పూలతో చెరువులు శుద్ధి అవుతాయి. తంగేడు, గునుగు, కట్ల పూలు యాంటీ బయోటిక్. పంటలిచ్చిన చెరువులను మొక్కుకోవడం బతుకమ్మ ఆచారం. తాగునీళ్లు కూడా గతంలో చెరువులు ఇచ్చేవి. చెరువులకు కృతజ్ఞతా భావం తెలపడమే బతుకమ్మ ముఖ్య ఉద్దేశంన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా గ్రీవెన్స్ డే

## ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం
## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....


ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన



ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

# ముధోల్ లో పట్టపగలే భారీ చోరీ..

ముధోల్ :అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ని ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఉన్న తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో గుర్తుతెలియని దొంగలు చొరబడి సోమవారం మధ్యాహ్నం దొంగతనానికి పాల్పడిన సంఘటన వెలుగు చూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం%ా%. మహారాష్ట్రకు చెందిన గంగాసాగర అనే మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి ముధోల్ లో ఎల్లమ్మ కాలనీ సమీపంలో ఓ ఇల్లును కొనుగోలు చేసి అందులో సంవత్సరన్నరం నుండి ఉంటున్నారు. అయితే షాపింగ్ కోసం ఇంటికి తాళం వేసి సోమవారం నిజామాబాద్ కు వెళ్లారు. అయితే నిజామాబాద్ కి వెళ్లి తిరిగి సాయంత్రం సమయంలో తమ ఇంటికి చేరుకున్నారు. దీంతో దొంగతనం జరిగిన విషయం బయట పడింది. ఇంటి తాళం పగల కొట్టి గుర్తుతెలియని దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి అందులో ఉన్న ఐదు లక్షల నగదు, ఐదు తులాల బంగారు ఆభరణాలు, 15తులాల వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. పట్టపగలు చోరి జరగటం గమనార్హం. అయితే ముధోల్ లో మరో వ్యాపారం పెట్టుకోవడానికి నగదును ఇంట్లో పెట్టుకున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. అయితే చోరీ కి గురైన ఆభరణాలు, నగదు పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బాధితులు ఈ ఘటనపై 100 సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న బాసరలో నవరాత్రి ఉత్సవాల భద్రతలో ఉన్న ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును ఎస్సై పరిశీలించారు. పలు వివరాలను బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేశారు. సంఘటన స్థలంలో వేలిముద్రల సేకరణ కోసం నిర్మల్ పోలీస్ క్లూస్ టీం వారికి సమాచారం అందించారు. ఈ విషయం పై



ఎస్ఐ బిట్ల పెర్సిస్ ను నవతెలంగాణ వివరణ కోరగా దొంగతనం జరిగిన మాట వాస్తవమేనని అన్నారు. అయితే చోరీకి గురైన ఆభరణాలు, నగదు పై పూర్తి సమాచారం తమ విచారణ తర్వాత బయటపడుతుందని తెలిపారు. ఇప్పటివరకు బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వలేదన్నారు. సంఘటన స్థలంలో వేలిముద్రల సేకరణ కోసం నిర్మల్ పోలీస్ క్లూస్ టీం వారికి సమాచారం అందించారు. ఈ విషయం పై ఎస్ఐ బిట్ల పెర్సిస్ ను నవతెలంగాణ వివరణ కోరగా దొంగతనం జరిగిన మాట వాస్తవమేనని అన్నారు. అయితే చోరీకి గురైన ఆభరణాలు, నగదు పై పూర్తి సమాచారం తమ విచారణ తర్వాత బయటపడుతుందని తెలిపారు. ఇప్పటివరకు బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వలేదన్నారు.

# మనువాదాన్ని వ్యతిరేకిద్దాం..




భువనగిరి :అమృత్ తెలంగాణ: మహిళలను అణిచివేసే మనువాదాన్ని వ్యతిరేకిద్దాం. మహిళ హక్కుల కోసం ముందుకు సాగుదామని అనే నినాదంతో ఐద్వా ముందుకు పోతుందని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ తెలిపారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ ఆవరణలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ మండలాల్లో బతుకమ్మ సంబరాలు ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని బానిస కాలం నాటి ఆలోచనలు ప్రేరేపిస్తున్న మనువాదాన్ని వ్యతిరేకించాలని మహిళల హక్కుల సాధనకు మహిళలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

బతుకమ్మ పండుగ మన సాంస్కృతి, ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతికగా తీరక్క పూలతో మన జీవన సాంస్కృతిని తెలియపరిచే విధంగా పండుగల్లో మహిళలు చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఆడుకునే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఒకప్పుడు బతుకమ్మ పండుగ భూస్వాముల గడీలలో ఆడే పండుగను తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సమయంలో ఆంధ్ర మహాసభ పిలుపుతో మల్లు స్వరాజ్యం లాంటి అనేకమంది మహిళలు అన్ని వర్గాల ప్రజలలో తీసుకుపోవాలన్నారు. ఈ పండుగను గ్రామాలలో లలో వాడవాడలలో ఆడించారు అని అన్నారు తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి భువనగిరి పట్టణ కార్యదర్శి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు పట్టణ అధ్యక్షురాలు మాయ రాణి, పట్టణ కోశాధికారి గంధ మల్ల బాలమణి, పట్టణ సహాయ కార్యదర్శి మాటూరి కవిత, ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకురాలు కొత్త లలిత, ఐద్వా నాయకురాలు వల్దాసు జంగమ్మ, గడ్డం వాణి, వడ్డెబోయిన స్వప్న, గద్దె లత, మంగమ్మ, ఎస్ లావణ్య, శోభ, ప్రీతి, ప్రశాంతి పాల్గొన్నారు

# భువనగిరిలో నకిలీ నోట్ల కలకలం..

భువనగిరి : అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలో నకిలీ నోట్ల కలకలం చర్చనీయంశమైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి పట్టణంలోని ఖిలా నగర్లో పల్లెర్ల నాగేంద్రబాబు, మొబైల్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈరోజు ఉదయం 11:29 నిమిషాలకు అతని వద్దకు ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తన దగ్గర రూ. 11 వేల నగదు ఉందని, తన బంధువులకు ఫోన్ పే చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఆ మొబైల్ షాప్ ఓనర్ తన యొక్క ఫోన్ పే ద్వారా అతను చెప్పిన నెంబర్కు ఫోన్ పే చేశారు. తర్వాత ఆ వ్యక్తి ఇచ్చినటువంటి రూ. 11000 (500 నోట్ లను) నగదును తీసుకున్నారు. అ తర్వాత చెక్ చేయగా అవి నకిలీవని తెలిసింది. ఈ నకిలీ నోట్లనునిజమైన నోట్లుగా నమ్మబలికి మార్చినటువంటి వ్యక్తి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోగలరని బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్మెంట్లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృధ్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్ధమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com